# గజ్వేల్ నియోజకవర్గంలో 24వేల మంది రైతులకు రుణమాఫీ

**-మాఫీ కాని రైతులు వ్యవసాయాధికారులను సంప్రదించాలి**

**-గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి**



కార్యక్రమంలో మాట్లాడుతున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

**గజ్వేల్/గజ్వేల్ టౌన్, ఆగస్టు 24 (ప్రభాతవార్త):** రైతు సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని రైతు వేదికలో గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్, ములుగు ఏడిఏ అనిల్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నియోజకవర్గంలో రుణమాఫీ కాని రైతుల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించగా నియోజకవర్గ పరిధిలోని సుమారు 1100 మంది రైతులు దరఖాస్తు పెట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో 24వేల మంది రైతులకు రుణమాఫీతో లబ్ధి జరిగిందని అన్నారు. రుణమాఫీ కాని రైతులు రైతు సేవా కేంద్రంలో ఉన్న వ్యవసాయాధికారులకు దరఖాస్తు అందించాలని, వాటిని పరిశీలించి రుణమాఫీ కొరకు పై అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. ఆధార్‌కార్డులో వివరాలు సరిగా లేకపోవడం వల్ల, రేషన్ కార్డు లేకపోవడం వల్ల, 2 లక్షలకు పైగా రుణం ఉన్న వారికి రుణమాఫీ కాలేదని, రెండు రోజుల్లో విధివిధానాలు పూర్తిగా రావడం జరుగుతుందని, రుణమాఫీ కాని రైతులు ఎవరూ అధైర్యపడవద్దన్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు లక్ష రుణమాఫీ చేయడానికి ఐదు సంవత్సరాలు పట్టిందని, నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒకేరోజు రైతు రుణమాఫీ కింద 18వేల కోట్లను బ్యాంకులకు విడుదల చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం 450 వాగ్దానాలు చేసి ఏ ఒక్కటి నెరవేర్చలేదని, ప్రతిపక్ష నాయకులు విమర్శలు మాని ప్రభుత్వానికి సహకరించాలన్నారు. వ్యవసాయాధికారులు ప్రతి గ్రామంలోకి వెళ్ళి రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించేవిధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, గజ్వేల్ ఏఓ నాగరాజు, మాజీ హౌజింగ్ కార్పోరేషన్ చైర్మన్ మడుపు భూంరెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్, నిమ్మ రంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ సుభాష్‌చంద్రబోస్, సమీర్, వెంకటనర్సింహారెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యుడు గంగిశెట్టి రాజు, ఎండి.షరీఫ్, జహీర్, కన్నాయాదవ్, పట్టణ గీతా కార్మిక సంఘం అధ్యక్షుడు రాజాగౌడ్, ఆంజనేయులు, దయ్యాల యాదగిరి, అంజిరెడ్డి, పంజాల రాజుగౌడ్, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## కాలుష్య కారక పరిశ్రమలపై కఠిన చర్యలు : ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్‌చెరు, ఆగస్టు 25, ప్రభాతవార్త:** జిన్నారం మండలం కిష్టయ్య పల్లి గ్రామంలో గత మూడు రోజుల క్రితం కాలుష్య జలాలు తాగి గేదేల మృతి కారణమైన పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నష్టపోయిన రైతు కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ రవి గగులోత్‌ను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కోరారు. శనివారం పిసిబి మెంబర్ సెక్రటరి రవితో ఫోన్‌లో మాట్లాడి ఘటన వివరాలు తెలిపారు. గత పది సంవత్సరాలుగా పటాన్‌చెరు నియోజకవర్గంలో కాలుష్యం తగ్గుతుంది అనుకుంటున్న తరుణంలో కొన్ని పరిశ్రమలు హానికారక రసాయన జలాలను చెరువులు, కుంటల్లోకి విడుదల చేయడం మూలంగా మూగజీవాల మృతి చెందుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలోనే కిష్టయ్య పల్లి గ్రామానికి చెందిన యువ రైతు బాశెట్టి సాయికుమార్‌కు చెందిన 12 గెదెలు రసాయన జరాలు తాగి మృతి చెందాయని తెలిపారు. ఉన్నత విద్యావంతుడైన సాయి కుమార్ పాడి పరిశ్రమపై మక్కువతో డైరీ ఫార్మ్ ఏర్పాటు చేస్తే ఫార్మ పరిశ్రమల నిర్లక్ష్యం మూలంగా కోలుకోలేని ఆర్థిక నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్‌మాట్లాడుతూ నష్టపోయిన రైతు సాయికుమార్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు భవిష్యత్తులో సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# జనన నియంత్రణ కేంద్రం పున:ప్రారంభం

**-జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో ప్రతి మున్సిపాలిటీలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం తప్పనిసరిగా ఉండాలన్న రాష్ట్ర ప్రభుత్వ, సిడిఎంఏ ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలోన ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం(ఎబిసి) పున: ప్రారంభించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ గరిమా ఆగర్వాల్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని 6వ వార్డులో వీధి కుక్కల జనన నియంత్రణ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు, కమిషనర్ ప్రేరణ, వైస్ చైర్మన్ కనకరాజుతో కలిసి పున:ప్రారంభించారు. వార్డులలో ఉన్న వీధి కుక్కలను ప్రత్యేక వాహనంలో తీసుకవచ్చి జనన నియంత్రణ జరిపిన అనంతరం వాటిని గుర్తించుటకై చెవి భాగంలో కొద్దిగా కత్తిరించడం జరుగుతుందన్నారు. అపరేషన్ చేసిన అనంతరం భద్రపరిచి తిరిగి పట్టుకొచ్చిన స్థలంలో వదిలేయడం జరుగుతుందన్నారు. పట్టణంలో వీధి కుక్కల బెడద అధికంగా ఉందని పలు మార్లు ఫిర్యాదులు రావడంతో జనన నియంత్రణ కేంద్రాని పున: ప్రారంభించినట్లు తెలిపారు.



ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని పున:ప్రారంభిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

పట్టణంలో ఎక్కడైనా అపాయకరమైన వీధికుక్కలు ఉంటే వెంటనే మున్సిపల్ సిబ్బందికి తెలియజేయాలన్నారు. అనంతరం ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రంలో మొక్కలునాటారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సాయి, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి జగత్‌కుమార్‌రెడ్డి, ఏఈలు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

**-ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు**

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 24, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు శనివారం నాడు పర్యటించి, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పట్టణంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాసం ఉత్సవాలకు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే రాకతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లన్‌దిహాల్ వెంకన్నచార్యులు ఎమ్మెల్యే రోహిత్‌కు పూర్ణకుంభంతో, వేద మంత్రోచ్ఛారణలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యేకు స్వామివారి తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం పట్టణంలోని నగరేశ్వర దేవాలయ సముదాయంలో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎమ్మెల్యేను మేళతాళాలతో ఆలయానికి తీసుకెళ్లారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యేకు అనంతరం వైశ్య సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. అక్కడినుండి పట్టణ శివారులోని మదురా గార్డెన్‌లో జరిగిన జర్నలిస్టు సోదరుని వివాహానికి హాజరై, వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు, టీపీసీసీ రాష్ట్ర అది



రామాయంపేట వెంకటేశ్వర దేవాలయంలో స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

కార ప్రతినిధి పల్లె రామచంద్రాగౌడ్, కౌన్సిలర్‌లు దేమె యాదగిరి, దేవుని జయరాజు, సుందర్‌సింగ్, చిలుక గంగాధర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేశ్, నాయకులు చిలుక స్వామి, చింతల స్వామి, దాకి స్వామి, కుమార్ సాగర్, విప్లవ్‌కుమార్, రెడ్డమైన నరేష్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్టి రాజు, విరాట్, సాకేత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెలవెల బోయిన కొత్త ఆర్ఓఆర్ చట్టం

**-2024 ముసాయిదాపై చర్చా కార్యక్రమం**

**-జిల్లాస్థాయి సమావేశానికి హజరైంది పదిమంది రైతులే**

**సంగారెడ్డిబ్యూరో ఆగస్టు 24 ,ప్రభాతవార్త:** రాష్ట్రసర్రుత్వ ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆమలు చేయడానికి రుపొందించిన, నూతన రెవెన్యూ (ఆర్ఓఆర్) చట్టం, 2024 ముసాయిదాపై బిప్రాయాలు సేకరించడానికి శనివారం సంగారెడ్డిలోని జిల్లాకలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన చర్చా కార్యక్రమం రైతులులేక వెలవెల బోయింది. జిల్లాలో 28మండలాలు ఉండగా, చర్చా కార్యక్రమానికి పదిమంది రైతుల మాత్రమే హజరయ్యారు.. తహసిల్దార్‌లు, ఇతర సంబందిత అధికారలు కూడ పూర్తి స్థాయిలో హజరు కాలేదు. చర్చా కార్యమానికి హజరైన రైతులు, సమావేశ నిర్వహణపై రైతు అసంతృప్తి వ్యక్తం చేశారు. సమస్యలపై నిర్వహించే సమావేశాలపై అధికారులకు శ్రద్దలేదని, నాయకులు సమావేశాలకు మాత్రం హడవుడి చేస్తారని, మండలానికి ఒకరైతులు వచ్చినా 20మంది రైతులు హజరయ్యోవారని, అధికారులు శ్రద్దలేకపోవడంవల్లనే సమావేశానికి రైతులు హజరుకాలేకపోయారని, ఇదిసరైన పద్దతి కాదని ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన రైతు రాంరెడ్డి సమావేశంలో బహిరంగంగా విమర్శలు చేశారు. అవసరమైతే మళ్ళీ సమావేశం నిర్వహిస్తామని సమావేశంలో పాల్గోన్న డిఆర్ఓ పద్మజారాణి అన్నారు. ఇంత ప్రతిష్టాత్మకమైన చర్చా



రైతులులేక వెలవెల బోయిన చర్చాకార్యక్రమం

కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా ఆదనపు కలెక్టర్‌లు హజరుకాకపోవడం సమంజసంకాదని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అతివేల మానిక్ అదికారుల తీరును ఎత్తిచూపారు. 3గంటలకు ప్రారంభమవుతుందని రైతులకు సమాచారం ఇచ్చి, 4గంటలకు ప్రారంభించారని రైతులు పెర్కోన్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హజరైన ట్రైని కలెక్టర్ మనోజ్ మాట్లాడి సమావేశం ముగించేసరికి చర్చాకార్యక్రమంలో 7మంది రైతులు మిగిలారు.

## పటిష్ట రెవెన్యూ చట్టం అమలుకే అభిప్రాయ సేకరణ : ట్రైనీ కలెక్టర్ మనోజ్




సమావేంలో మాట్లాడుతున్న ట్రైని కలెక్టర్ మనోజ్

**సంగారెడ్డిబ్యూరో ఆగస్టు 24 ,ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం నూతనంగా రుపోందించిన నూతన రెవెన్యూ (ఆర్ఓఆర్) చట్టం, 2024 ఆమలు చేయడానికి, రైతుల నుండి అభిప్రాయాలు సేకరించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని ట్రైని కలెక్టర్ మనోజ్ అన్నారు. శనివారం సంగారెడ్డికలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన నూతన రెవెన్యూ (ఆర్ఓఆర్) చట్టం, 2024 ముసాయిదాపై బిప్రాయాలు సేకరణ కార్యమానికి హజరైన అయన మాట్లాడుతూ అభిప్రాయ సేకరణ ద్వారా వచ్చిన వివరాలను నివేదిక రూపంలో ప్రభుత్వానికి నివేదిస్తామని, అందులో నుండి అవసరమైన ముఖ్యవిషయాలను ఆమలు చేయడానిక తోడ్పాడతాయని అన్నారు. రెవెన్యూ చట్టం 2020లో లేని కొన్ని అంశాలు. నూతన రెవెన్యూ (ఆర్ఓఆర్) చట్టం, 2024లో వచ్చేఅవకాశం ఉందని అన్నారు. అబిప్రాయ సేకరణలో భూమీ పన్ను వసూలుచేయాలని, పౌతిమార్పులకు, రుసుము రద్దుచేయాలని తదితర విషయాలు వచ్చాయని అన్నారు. సమావేశంలో డిఆర్ఓ పద్మజారాణి, ఆర్‌డిఓ రాజులు పాల్గోన్నారు.

## గంజాయి, డ్రగ్స్ మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘాపెట్టాలి

**-సిపి అనురాధ**



సీపీ డా॥అనురాధను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందిస్తున్న కొహేడ ఎస్ఐ

**కొహేడ, ఆగస్టు 24, ప్రభాతవార్త :** కొహేడ ఎస్ఐగా బి.అభిలాష్ శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా కేంద్రంలోని సీపీ కార్యాలయంలో సీపీ డా॥అనురాధను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ డా॥అనురాధ మాట్లాడుతూ శాంతిభద్రతలకు పెద్దపీట వేయాలని.. సైబర్ నేరాల పట్ల ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. ప్రజలకు ఎల్లావేళలా అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘాపెట్టాలన్నారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే ప్రతి దరఖాస్తును పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల రక్షణకు పెద్ద పీటా వేయాలన్నారు. అనంతరం నూతన ఎస్ఐ బాధ్యతలు స్వీకరించిన అభిలాష్‌ను అమె అభినందించారు.

## రుణమాఫీ దరఖాస్తుల స్వీకరణ

**చిన్నశంకరంపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ప్రభుత్వం అందిస్తున్న రూ. 2లక్షల పంట రుణమాఫీ జమకాని రైతుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి లక్ష్మీ ప్రవీణ్ తెలిపారు. శనివారం చిన్నశంకరంపేట పట్టణంలోని రైతు వేదిక భవనంలో దరఖాస్తులను స్వీకరించారు. అర్హులైన రైతులకు రుణమాఫీ డబ్బులు తప్పకుండా జమ అవుతాయని, ఎవరూ అధైర్య పడవద్దని అన్నారు. రుణమాఫీని అందించడానికి పూర్తి స్థాయిలో కసరత్తు చేస్తుందని తెలిపారు. రుణమాఫీ పొందిన రైతులు తిరిగి పంట రుణాలను తీసుకోవాలని, బ్యాంకు సిబ్బంది ఇబ్బంది పెడితే ఫిర్యాదు చేయాలన్నారు.

## డెంగ్యూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



కళా ప్రదర్శన నిర్వహిస్తున్న తెలంగాణ సాంస్కృతిక సారథి సంగారెడ్డి జిల్లా కళా బృందం

**పటాన్‌చెరు, ఆగస్టు 25, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అదికారి, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతిక సారథి సంగారెడ్డి జిల్లా కళా బృందం పటాన్‌ఛెరు మండలం చిన్న కంజర్ల గ్రామంలో కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాన్‌చెరు ఎంపీడీవో యాదగిరి పాల్గొని మాట్లాడుతూ, డెంగ్యూ, మలేరియా తదితర సీజనల్ వ్యాధుల వ్యాప్తి చెందకుండా గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అందుకు గ్రామ పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాన్ని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తమ కళా ప్రదర్శన ద్వారా గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేస్తున్న సాంస్కృతిక సారథి కళాకారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు అయిదాల సునీల్, డి.రమేష్, ఎన్ దుర్గేష్, సంధ్య, వినేష్, నవీన్, శంకర్ పాల్గొని కళా ప్రదర్శన నిర్వహించారు. గ్రామస్తులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గోన్నారు.

## పోలీసుల అదుపులో దొంగ

**-1లక్ష 70వేలు, 2 ఫోన్లు స్వాధీనం**



పోలీసుల అదుపులో దొంగతనానికి పాల్పడిన దొంగ దృశ్యం

**జహీరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రెండు నెలల క్రితం పట్టణ శివారులోని మహేంద్రా ఆండ్ మహేంద్రా కంపెనీలో ఇంజక్టర్ పార్ట్స్‌లను దొంగలించిన వ్యక్తిని శనివారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ యం కాశీనాథ్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని సబ్‌స్టేషన్ ముందు గల హైద్రాబ్ లాడ్జ్‌ని తనిఖీ చేస్తున్న క్రమంలో రూం నంబర్ 6లో కిరాయికి తీసుకుని ఉంటున్న నేరస్థుడు ఆటో డ్రైవర్ విజయ్‌గౌతం త్రిభూవన్ (36), క్యాబ్ డ్రైవర్ అమర్ భీంరావు (31)లను అదుపులోకి తీసుకుని విచారించగా మహేంద్రా కర్మాగారంలో దొంగతనం చేసింది తామేనని ఒప్పుకున్నారన్నారు. దొంగతనం చేసిన సరుకులను పూణేలో అమ్మినట్లు పేర్కొన్నారన్నారు. దొంగల వద్ద నుంచి 1 లక్ష70వేల రూపాయలను, 2 సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ కాశీనాథ్ వివరించారు.

# ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేయాలి

**-సైబర్ క్రైమ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి**

**-పోలీసు అధికారులకు ఎస్‌పి రూపేష్ చెన్నూరి సూచన**

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని, త్వరిత గతిన పూర్తి చేసి బాధితులకు అండగా ఉండాలని జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి సూచించారు. శనివారం సంగారెడ్డిలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరాలలో డబ్బులు కోల్పోయిన బాధితులు రీఫండ్ చేసే పూర్తి బాధ్యత సైబర్ వారియర్స్‌పై ఉందని గుర్తు చేశారు. పెంగింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉండాలన్నారు. సైబర్ నేరస్తులను పిటి వారెంట్ ద్వారా కోర్టులో ప్రవేశపెట్టి సైబర్ బాదితులు కోల్పోయిన, హోల్డ్ చేయబడిన డబ్బులు బాధితులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. యన్‌డిపియస్ కేసులలో నేరస్తులపై షీట్స్ ఓపెన్ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల్లో ఆక్సిడెంట్ జోన ఏరియగా గుర్తించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.

వాహనాలను క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలన్నారు. డ్రింక్ ఆండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. సమావేశంలో సంగారెడ్డి, పటాన్‌చెరు, జహీరాబాద్, నారాయణఖేడ్ డిఎస్‌పిలు సత్యయ్య గౌడ్, రవీందర్‌రెడ్డి, రామ్ మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సైబర్ క్రైమ్ డిఎస్‌పి వేణుగోపాల్‌రెడ్డి, ఏఆర్ డిఎస్‌పి నరేందర్, డీసీఆర్బీ ఇన్స్‌పెక్టర్ నగేష్, ఐటి సెల్ ఇన్స్‌పెక్టర్ కృష్ణ, కంట్రోల్ రూమ్ ఇన్స్‌పెక్టర్ రవీందర్‌రెడ్డి, ఎస్‌ఓటి ఇన్స్‌పెక్టర్ మల్లేశం, నార్కోటిక్ ఇన్స్‌పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలి : సిఐ శ్రీనివాస్

**హుస్నాబాద్, ఆగస్టు25, ప్రభాతవార్త** విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండడంతో పాటు వారికి ఉన్న చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీఐ కోంద్ర శ్రీనివాస్ అన్నారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు షీటీమ్ సిబ్బందితో కలసి చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, మహిళలకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, సామాజిక మాధ్యమాలు వాటి ప్రభావం, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, మహిళా రక్షణ, సెల్ఫ్ డిఫెన్స్, విద్యార్థి చట్టాలు, గుడ్ టచ్, బ్యాడ్‌టచ్, గంజాయి, సీసీ కెమెరాల వినియోగం, ఈవిటీజింగ్, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత మత్తుకు అలవాటు పడి వారి జీవితాలు పాడు చేసుకుంటున్నారన్నారు. మారకద్రవ్యాలకు, సామాజిక మాధ్యమాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నాలన్నారు. సమాజంలో జరుగుతున్న కొన్ని ఆవాంచనీయ సంఘటనలు వివరిస్తూ వారికి విదించే శిక్షలు తెలియజేశారు. ముఖ్యంగా మహిళలు, బాలికల అభద్రతాబావినికి లోనవవద్దని, ఎలాంటి సమస్య వచ్చినా ఎదిరించి నిలుచోవాలన్నారు. వారికి ఎవరి వల్ల ఇబ్బందులు కలిగిన సందర్భంలో వారు ఏవిదంగా వ్యవహరించాలో తెలిపారు. తనతో కాదు అనుకున్నప్పుడు 100లాంటి ఎమర్జెన్సీ నంబర్‌కు సంప్రదించవచ్చన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే వారికి స్పందించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, షీటీమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళా కానిస్టేబుల్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుల్స్ కృష్ణ, శివకుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న సిఐ శ్రీనివాస్

# లింగాకర్షక బుట్టలతో తల్లి పురుగుల నివారణ

**జగదేవ్‌పూర్, ఆగస్టు 24 (ప్రభాతవార్త):** పత్తి పంటలో ఆశించే గులాబి రంగు తల్లి పురుగుల నివారణకు లింగాకర్షక బుట్టలను పెట్టుకోవాలని జగదేవ్‌పూర్ మండల వ్యవసాయాధికారి యు. వసంతరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని చాట్లపల్లి రైతు వేదికలో ఎల్‌డిసి, దేశ్‌పాండే ఫౌండేషన్, బయ్యర్ క్రాప్ సైన్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు పత్తి యాజమాన్యంపై, ఆశించే పురుగులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ పత్తి పంటలో ఆశించే గులాబి రంగు పురుగుల నివారణకు ముందస్తుగా ఎకరాకు 5 లింగాకర్షక బుట్టలను పెట్టుకోవాలని రైతులకు సూచించారు. ఈ బుట్టల వల్ల తల్లి పురుగుల ఉధృతిని తెలుసుకొని నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి రైతు పంటలలో ఉదయం 10 గంటలలోపు, సాయంత్రం 7 గంటల లోపు పిచికారి చేయాలని, గులాబి రంగు పురుగు నివారణకు ప్రొఫెనోపాస్ 2 మి.లీ. లేదా క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ. లేదా ఇమామెక్టిన్ బెంజోఏట్ 0.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఎల్‌డిసి కంపెనీ ప్రతినిధి అఖిలేశ్ మాట్లాడుతూ పత్తి నాణ్యతను కాపాడుకొని మంచి దిగుబడిని పొందాలని పత్తి పంట




రైతులనుద్దేశించి మాట్లాడుతున్న ఏఓ వసంతరావు

జనవరి తర్వాత చేనులో ఉంచరాదని, రోటవేటర్ సహాయంతో తీసివేయాలని తెలిపారు. తదనంతరం 170 మంది రైతులకు లింగాకర్షక బుట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బేయర్ క్రాఫ్ సైన్స్ మేనేజర్ లక్ష్మినారాయణ, ఎల్‌డిసి కంపెనీ ప్రతినిధి రాఘవరెడ్డి, దేశ్‌పాండే ప్రతినిధి బి.సతీష్, రాజేందర్, వ్యవసాయ విస్తరణాధికారి కృష్ణమూర్తి, వివిధ గ్రామాల రైతులు, దేశ్‌పాండే ఫౌండేషన్ సిబ్బంది శ్రీకాంత్, బరిగె గణేష్ పాల్గొన్నారు.

## సిటీ కళాశాల భవన పునరుద్దరణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి : ప్రొ. హరగోపాల్

**చార్మినార్,ఆగస్టు 24 (ప్రభాతవార్త) :** శత వసంతాలు ఘన చరిత్ర కలిగిన ప్రభుత్వ సిటీ కళాశాల భవనాన్ని పరిరక్షించటానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని సుప్రసిద్ద సామాజికవేత్త ప్రొఫెసర్ జి.హరగోపాల్ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ తెలంగాణలో చారిత్రక భవనాలలో సిటీ కళాశాల భవనం ఎంతో విశిష్టమైనదని,విద్యా చైతన్యానికి సిటీ కళాశాల భవనం సమున్నత ప్రతీక అని తెలిపారు.ఇండో సార్సనిక్ శైలిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సిటీ కళాశాల భవనం ప్రస్తుతం కొంత శిథిలావస్థలో ఉన్నదని,ప్రభుత్వం చొరవ తీసుకుని సిటీ కళా శాల భవనాన్ని పునరుద్దరిస్తే మరో యాభై సంవత్సరాలు సజీవంగా నిలబ డుతుందని హరగోపాల్ తెలియజేశారు.తొలి దశ తెలంగాణ ఉద్యమం నుంచి మలి దశ వరకు ఉద్యమ చైతన్యానికి చిహ్నంగా ఉన్న సిటీ కళాశాల భవనా నికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో తగిన మరమ్మతులు చేయాలని ఆయన కోరా రు.తాను కూడ సిటీ కళాశాల విద్యార్థినని దేశ విదేశాల సందర్శనలో గర్వం గా చెప్పుకుంటానని,పూర్వ విద్యార్థులు సిటీ కళాశాల అభివృద్ధిలో క్రియా శీల కంగా పాలు పంచుకుని నాక్‌లో అత్యుత్తమ గ్రేడ్ సాధించటానికి కృషి చేయా



సమావేశంలో పాల్గొన్న సుప్రసిద్ధ సామాజికవేత్త ప్రొఫెసర్ జి.హరగోపాల్

లనపి ఆయన పిలుపు నిచ్చారు.తెలంగాణ హైకోర్టు పూర్వ రిజిస్ట్రార్ విద్యాధ ర్ భట్ కళాశాల అభివృద్ధికి సంఘం తన వంతు సహకారం అందిస్తుందని హామి ఇచ్చారు.ఉస్మానియా విశ్వ విద్యాలయం విశ్రాంత ఆచార్యులు వెంకట్ రాజం,దూరదర్శన్ ప్రోగ్రామ్ అధికారి అనంత మోహన్,జనార్దన్ రెడ్డి, అమంది, డాక్టర్.నాగేశ్వరరావులు కళాశాల అభివృద్ధికి సంబంధించిన చర్చలో పాల్గొన్నారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బాల భాస్కర్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విప్లవ్ దత్ శుక్లా,డా.యాదయ్య,డా.కోయ కోటేశ్వరరావు, డాక్టర్.జె.నీరజ,డా.భాస్కర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మున్నూరుకాపులందరు ఐకమత్యంతో సాగాలి

**-రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**హైదరాబాద్, ఆగస్టు 24 (ప్రభాతవార్త):** మున్నూరుకాపులందరు రాజకీయా లకు అతీతంగా ఐకమత్యంతో ముందుకు సాగడమేనని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మనమం తా సంఘటితంగా ఉండడం ద్వారా నే న్యాయమైన హక్కుల్ని, డిమాండ్స్‌ను సాధించుకోగలుగుతామని అన్నారు. శనివారం మున్నూరుకాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ సమావేశం నగరంలోని రాజరాజేశ్వరి గార్డెన్స్‌లో కౌన్సిల్ కన్వీనర్ పురుషోత్తమరావు అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వ విప్, కౌన్సిల్ చైర్మన్ ఆది శ్రీనివాస్, పురుషోత్తమ్ యాదవ్ మాట్లాడారు. చాలాకా లంగా పెండింగ్‌లో ఉన్న మున్నూరుకాపు కార్పొరేషన్ సిఎం రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేసి రూ.50కోట్ల బడ్జెట్‌ను కేటాయించడం జరిగిందని, అవసరమై తే మరిన్ని నిధులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కౌన్సిల్ గౌరవ అధ్యక్షుడు, ఎంపి రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న మనకు మంత్రివర్గంలో చోటు లేకపోవడం విచారక రమన్నారు. మంత్రివర్గంలో మున్నూరుకాపులకు స్థానం కల్పించాలని, బలహీన వర్గాల ఆరాధ్యుడు, మాజీ కేంద్ర మంత్రి వి.శివశంకర్ విగ్రహాన్ని



నగరం నడిబొడ్డున ఏర్పాటు చేయాల్సిందిగా సమావేశం ప్రభు త్వాన్ని కోరింది. సంఘం క్రమశిక్షణకమిటీ చైర్మన్‌గా సుంకరి బాలకి షన్, సంఘానికి చెందిన బొమ్మ శ్రీరామ్‌చక్రవర్తికి వివిధ కుల సం ఘాల సమన్వయం చేసే బాధ్యతలను అప్పగించింది. సబ్ కమిటీ అప్పగించింది. ఈ సమావేశంలో కౌన్సిల్ కోర్ కమిటీ సభ్యులు సి.విఠల్, రౌతు కనకయ్య, మీసాల చంద్ర య్య, సుంకరి బాలకిషన్‌రావు, సభ్యులు శ్రీరామ్‌చక్రవర్తి, సత్తుమల్లేశం, మణికొండ వెంకటేశ్వర్లు, మరికల్ పోత సుధీర్‌కుమార్, ఊసా రఘు, మా మిండ్ల అంజయ్య, అనీల్ లవంగాల, వెంగల రమేష్, విష్ణు జగతి, ఆవుల రామారావు, కొత్త లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సుంకిశాల రెండు నివేదికలలో వ్యత్యాసాలు!

**-జలమండలి ఎండి నివేదిక**

**-విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ నివేదికలో తేడాలు?**

**హైదరాబాద్, ఆగస్టు 24 ప్రభాతవార్త**

నగరానికి మంచినీటిని అందించే క్రమంలో ప్రభుత్వం వేల కోట్ల రూపాలు వెచ్చించి నిర్మిస్తున్న సుంకిశాల ప్రాజెక్టు నిర్మాణంపై పలు అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. సుంకిశాల పంప్‌హౌజ్ రక్షణ గోడ కూలిన ఘటనలో ప్రభుత్వం అప్రమత్తమైంది. భవిష్యత్తులో నీటి ఇబ్బందులతో పాటు ప్రాజెక్టు నిర్మాణం విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారుల ను ఆదేశించింది. అయితే సుంకిశాల ప్రాజెక్టు నిర్మాణం విషయంలో ప్రభుత్వా నికి అందించిన రెండు నివేదికలలో పలు అంశాలలో వ్యత్యాసం ఉన్నట్లు తెలిసింది. నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టరు నాణ్యత ప్రమాణాలు పాటించ కుండానే నిర్మాణాలు చేపడుతున్నట్లు ప్రభుత్వానికి అందించిన నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే ఈ ప్రాజెక్టుపై జలమండలి ఎండి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అధికారులను పర్యటించి నివేదికను ప్రభుత్వానికి అం దించారు. ఎండి ఆధ్వర్యంలో బృందంలో అన్ని అంశాలను పరిశీలించి పూర్తి స్థాయిలో నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించారు. రెండు రోజుల వ్యవధిలోనే విజిలెన్స్ అధికారులను సైతం సుంకిశాల ప్రాజెక్టు వద్దకు ప్రభుత్వం పంపించింది. సదరు అధికారులు పర్యటించి నివేదిక అందించాలని ఆదేశిం చారు. జలమండలి నివేదికతో పాటు విజిలెన్స్ నివేదికను కూడా ప్రభుత్వం తెప్పించుకుంది. ఒకే ప్రాజెక్టుపై రెండు నివేదికలు తెప్పించుకోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జలమండలి ఎండి ఇచ్చిన నివేదిక ఏమైనా తేడా ఉందా? లేదంటే సరైన నివేదిక ఇవ్వలేదా? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జలమండలి ఎండి నివేదిక ఇచ్చినప్పటికీ విజిలెన్స్ ఎస్పీ ఆధ్వ ర్యంలో ఎందుకు నివేదిక తెప్పించుకుంటున్నారన్నది ప్రస్తుతం జలమండలి అధికారుల్లో గుబులురేపుతుంది. అయితే ఈ రెండు నివేదికలు తేడా ఉన్నట్లు తెలిసింది. పలు అంశాలలో ఇద్దరు భిన్నంగా నివేదికలు ఇచ్చినట్లు జలమండలికి చెందిన ఓ అధికారి తెలిపారు. మరోవైపు దీనిపై థర్డ్‌పార్టీ ఏజెన్సీ మాత్రం నివేదిక ఇవ్వలేదని తెలిసింది. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు విషయంలో థర్డ్ పార్టీ ఏజెన్సీలు ఎక్కడ? నాణ్యత ప్రమాణాలు పాటిం చకుండా నిర్మాణాలు చేపడుతున్నప్పుడు ప్రభుత్వాన్ని ఎందుకు సదరు ఏజెన్సీ నివేదిక ఎందుకు ఇవ్వలేదన్న ప్రస్తుత ప్రశ్నార్థకంగా మారింది. థర్డ్ పార్టీ ఏజెన్సీ లు కూడా కాంట్రాక్టర్లుతో కుమ్మక్కు అయ్యారా అన్న అనుమానాలు వ్యక్తం అవు తున్నాయి. ఏజెన్సీలకు లక్షలాది రూపాయలు చెల్లిస్తున్నప్పుడు వారు ఎందుకు ఇవ్వలేదు? నాణ్యతా ప్రమాణాల విషయంలో సదరు ఏజెన్సీలు ఏం చేస్తున్నా యని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. నిర్లక్ష్యంగా వహించిన థర్డ్‌పార్టీ ఏజెన్సీ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సుంకిశాల ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాల విషయంలో ప్రభుత్వమే అనుమానా లు వ్యక్తం చేస్తూ రెండు నివేదికలు తెప్పించుకోవడం, ఈ రెండు నివేదికలలో వ్యత్యాసం ఉండటం ప్రస్తుతం జలమండలిలో చర్చనీయాశంగామారింది.

## నవవధువు ఆత్మహత్య..

**-భర్తతో పాటు అత్తమామల వేధింపులే కారణం..**

**జగద్గిరిగుట్ట, ఆగస్ట్ 24, ప్రభాతవార్త**

నవవధువు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చెటు చేసుకుంది. జగద్గిరిగుట్ట సిఐ క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం జగద్గిరిగుట్ట పరిధి రక్షాపుల్లర్ కాలనీకి చెందిన దండంపల్లి కృష్ణ కుమార్తె డి.మనిషా (26) అదే ప్రాంతానికి చెందిన తాళ్లపల్లి రాజశేఖర్ అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. వీరిద్దరూ ప్రేమించుకుని పెద్దల సమక్షంలో గత నెల జులై 10న వివాహం జరిగింది. పెళ్లి సమయంలో 25లక్షల రూపాయలు, పది తులా ల బంగారం ఇస్తామని ఒప్పుకున్నారు. ముందుగా లక్ష రూపాయలు అంద జేశారు. రాజశేఖర్‌కు అల్వాల్‌లో వేరే అమ్మాయితో అక్రమ సంబంధం ఉందని, అతనిపై సదరు అమ్మాయి ఫిర్యాదు మేరకు అల్వాల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసింది. ఈ కేసులో రాజశేఖర్ జైలుకు వెళ్లి వచ్చిన తరువాత మనిషా వాళ్ల ఇంటికి వెళితే అత్తమామలు, ఆడపడుచులు అదనపు కట్నం తీసుకురావాలని వేధింపులకు పాల్పడ్డారు. వీరికి తోడుగా భర్త వేధింపుల కారణంగా భరించలేని మనిషా ఇంట్లో ఉన్న యాసిడ్ తాగి ఆత్మహత్యకు పాల్ప డింది. వెంటనే ఆమె తల్లిదండ్రులు కూకట్‌పల్లిలోని రాందేవ్‌రావ్ హాస్పిటల్‌లో చికిత్స కోసం చేర్పించారు. చికిత్స పొందుతూ మనీషా శనివారం మృతి చెందింది. తమ కూతురి మరణానికి కారణం అత్తమామలు, ఆడపడుచులు అని ఆమె తండ్రి కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## అరటిపండ్ల వ్యాపారి చేతిలో యువకుడి హత్య..

**మూసాపేట్, ఆగస్ట్ 24, ప్రభాతవార్త**

అరటిపండ్ల బండి వద్ద బలవంతంగా సెల్‌ఫోన్, రూ.400 తీసుకున్నాడని కోపగించిన అరటిపండ్ల వ్యాపారి ఓ యువకుడిపై విచక్షణ రహితంగా దాడి చేసి హత్య చేసన సంఘటన కెపిహెచ్‌బి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సిఐ వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా నర్సాపూర్‌కు చెందిన ఉస్మాన్ అడ్డగుట్ట సొసైటీలోని ఫుట్‌పాత్‌పై అరటిపండ్ల బండి పెట్టుకుని విక్రయిస్తున్నాడు. మెదక్ జిల్లా బెజరన్ పల్లి గ్రామానికి చెందిన దత్తు (24) అడ్డగుట్ట సొసైటీలోని ఎస్.ఎస్.వి.పి.జి. మెన్స్ హాస్టల్‌లో ఉంటూ వాటర్ సప్లయర్‌గా పనిచేస్తున్నాడు. ఒకే ప్రాంతంలో ఉండడంతో వీరి ఇరువురికి పరిచ యం ఏర్పడింది. ఆ పరిచయం చనువుగా మారడంతో దత్తు తరచు అరటిపండ్ల బండి వద్దకు వస్తుండేవాడు. ఈ క్రమంలోనే శుక్రవారం ఉస్మాన్ అరటిపండ్ల బండి వద్దకు దత్తు వచ్చి అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్, రూ.400 డబ్బులు బల వంతంగా తీసుకువెళ్లాడు. దీంతో కోపోద్రిక్తుడైన ఉస్మాన్ బండి వద్ద తీసుకున్న నగదు, సెల్‌ఫోన్ ఇవ్వాలని అడిగాడు. దీంతో దత్తు ఎదురు తిరగడంతో అక్కడే ఉన్న దుడ్డు కర్రతో దత్తుపై దాడి చేయగా, తీవ్ర గాయాలపాలైన దత్తు అక్కడి కక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న కెపిహెచ్‌బి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని హత్యకు గల కారణాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. దాడి జరిగిన సమయంలో మృతుడు, ఉస్మాన్ మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు ఉస్మాన్ పోలీసుల అదుపు లో ఉన్నట్లు పేర్కొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

**అత్తాపూర్ ఆగస్టు24,ప్రభాతవార్త :** ఓ యువకుడు ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య పాల్పడిన ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుం ది.పోలీసుల వివరాల ప్రకారం...తన స్నేహితులు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఎత్తకపోవడంతో అనుమానం వచ్చిన స్నేహితులు కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి అబ్దుల్ గౌస్ (20) ఫోన్ ఎత్తడం లేదని చెప్పాడంతో కుటుంబ సభ్యులు తన గది దగ్గరకు వెళ్లి తలుపు తీయమని పలుమార్లు అడిగిన తీయకపోవడంతో తలుపులను బద్దలు కొట్టి చూసేసరికి ఉరివేసుకొని కనిపించాడు.దీంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# హైడ్రాతో..చెరువులు కళకళలాడేనా..

## తమ్మిడికుంట చెరువు పునరుద్దరణ సాధ్యమేనా..?


తమ్మిడికుంట గూగుల్ మ్యాప్

**శేరిలింగంపల్లి, అగస్టు 24 ప్రభాతవార్త**

నగర శివార్లల జలసిరులతో కళకళలాడే చెరువులు..కబ్జాదారుల ధనదాహా నికి కనుమరుగయ్యే దశకు చేరుకున్నాయి. అలుగు దుమికి..పసిడిపంటలు పండే మాగాణిని భూబకాసురులు మాయం చేసి పబ్బం గడుపుకుంటున్నా రు. మూడుదశాబ్ధాల క్రితం నిండుకుండల్లా కనిపించిన శేరిలింగంపల్లి నియో జకవర్గంలోని పలు చెరువులు,కుంటలు కాం క్రీట్ జంగిళ్ల గర్భంలోనికి జారు కున్నాయి. నగర నడిబొడ్డున ఉన్న మాదాపూర్ లోని తమ్మిడికుంట చెరువు ను కొందరు కబ్జాదారులు మింగేసి జలసమాది చేశారు.దాదాపు 29ఎకరాల 24 గుంటల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న కుంట బడాబాబుల చేతులలో పడి కుచించుకుపోయింది.

### తమ్మిడికుంట అసలు కథ

శేరిలింగంల్లి నియోజక వర్గం పరిధిలోని మాదాపూర్ హెటెక్స్ సమీపంలోని తమ్మిడికుంట చెరువు కబ్జాకు గురవుతుందనే విషయాన్ని కొన్ని సామాజిక సంస్థలు, ప్రజాసంఘాల నాయకులు పన్నెండ్ల క్రితమే బహిరంగంగా వివిధ శాఖల అధికారులకు,లోకాయుక్తాకు ఫిర్యాదుల రూపంలో అందించారు. 2014లో హెచ్‌ఎండీఏ తమ్మిడి కుంట చెరువు ఎఫ్‌టీఎల్,బఫర్‌జోన్‌లకు సంబందించి ప్రాథమిక నోటిఫికేషన్‌ను కూడా విడుదల చేసింది. 2016లో తుది నోటిఫికేషన్ జారీ చేయబడింది. 2014లో ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తరువాత ఎన్-కన్వెన్షన్ యాజమాన్యం హైకోర్టును ఆశ్రయిం చింది. ఎఫ్‌టీఎల్ నిర్ధారణకు సంబందించి చట్టబద్ధమైన ప్రక్రియను అనుస రించాలని హైకోర్టు ఆదేశించింది. దీని ప్రకారం పిటిషనర్ ఎన్ కన్వెన్షన్ స మక్షంలో ఎఫ్‌టీఎల్ సర్వే నిర్వహించటం జరిగింది.సర్వే నివేదిక కూడా తెలి యజేయటం జరిండి.ఈ తరువాత ఎన్ కన్వెన్షన్ మియాపూర్ ఆడిల్‌ను సం ప్రదించింది.2017లో సర్వే నివేదికపై జిల్లా జడ్జి కోర్టు ఆదీనంలో కేసు పెడిం గ్‌లో ఉంది.ఈలోపుగా ఎన్ కన్వెన్షన్ తన అక్రమ నిర్మాణ సామ్రాజ్యాన్ని వి స్త రించిందంటూ జనంకోసం పలుసార్లు అధికారులకు ఫిర్యాదులు చేస్తునే ఉంది.. దాదాపు మూడున్నర ఎకరాలు కబ్జాచేసి కన్వెన్షన్ హాల్‌ను నిర్మించారని అధికారులకు ఫిర్యాదులు వచ్చాయి. హైదరాబాద్ పరిధిలోని అక్రమ నిర్మా ణాలను అడ్డుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ డిజా స్టర్ మేనేజ్‌మెంట్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా)ను ఏర్పాటు చేశా రు. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను తొలగించటంతో పాటు చెరు వులను రక్షించటం,విపత్కర పరిస్థితులల్లో నగరానికి ఏలాంటి నష్ట వాటిల్ల కుండా చూసుకునే ప్రధాన ఉద్దేశంతోనే హైడ్రా పనిచేస్తుంది. ఈ క్రమంలోనే ఇటీవల నగరంలోని పలు ప్రాంతాలలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరఢా ఝళిపించింది. ఈ నేపథ్యంలోనే నగరం నడిబోడ్డున ఉన్న మాదాపూర్‌లో అక్రమంగా నిర్మించిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేయాలని రాష్ట్ర మంత్రి కోమ టిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఫిర్యాదు అందినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఈనెల 21వ తేదిన మంత్రి లేఖ కూడా రాశారు. దీంతో విచారణ చేపట్టిన హైడ్రా శనివారం ఉదయమే ఎన్.కన్వెన్షన్ కూల్చివేత పనులను ప్రారంభించింది. తమ్మిడికుంట ఎఫ్‌టీఎల్ మొత్తం విస్తీర్ణం దాదాపు 29.24 ఎకరాలు కాగా 2014లో 2.39 ఎకరాల్లో 19 అక్రమ నిర్మాణాలను నిర్మించినట్లు హైడ్రా గుర్తించింది. ఎఫ్‌టీఎల్ పరిధిలో 2020లో దాదాపు 4.69 ఎకరాల్లో 32 అ క్రమ కట్టడాలను నిర్మించినట్లు తేలింది. తమ్మిడి కుంట బఫర్ జోన్ మొ త్తం విస్తీర్ణం 10 ఎకరాల ఉంటుందని హైడ్రా పేర్కొంది. ఈ నేపథ్యంలోనే శనివారం ఎన్‌కన్వెన్షన్ తో పాటు తమ్మిడి చెరువులో ప్రైవేటు వ్యక్తుల షెడ్ల ను కూడా ఎన్‌ఫోర్ స్మెంట్ అధికారులు, పోలీసులు, జీహెచ్‌ఎంసీ అధికారులు ఆయా శాఖల అధికారుల బృందం హైడ్రా బృందం కూల్చివేసిం ది. కూల్చివేతలలో ఎక్కడా ఏలాంటి అవాంచనీయ సంఘటనలను జరగ కుండా పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేట్టారు. ఎన్ కన్వెన్షన్ కు వచ్చే దారులను అధికారులు పూర్తిగా మూసివేశారు. బుల్‌డోజర్లు, క్రేన్‌లు, భారీ అధునాతన మిషనరీతో అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు పూర్తిస్థాయి లో నేలమట్టం చేశారు. కాగా ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేతలపై సినీహీరో నాగార్జునకు హైకోర్టులో ఊరట లభించింది. అక్రమ కట్టడం పేరుతో తన కన్వెన్షన్ సెంటర్‌ను కూల్చివేయటాన్ని సవాల్ చేస్తూ అక్కినేని నాగార్జున హైకోర్టులో హౌస్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ టి.వినోద్ కుమార్ విచారణ జరిపిన జస్టిస్ వినోద్ కుమార్ ధర్మాసనం కూల్చివేతలపై హై డ్రా అధికారుల నుంచి వివరాలను తీసుకుంది. హైడ్రా అధికారుల వాద నపై సంతృప్తి చెందని ధర్మాసనం వెటనే కూల్చివేతలు ఆపాలంటూ మధ్యం తర ఉత్తర్వులు జారీ చేసింది. గతంలోనే కూల్చివేతలపై స్టే ఉన్నప్పటికీ హైడ్రా అధికారులు దూకుడుగా వ్యవహరించి ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను ఏ లాంటి నోటీసులు లేకుండా కూల్చివేయటం సరికాదన్న నాగార్జున వాదనతో హైకోర్టు ఏకీభవించింది. ఈ క్రమంలోనే కూల్చివేతలు ఆపాలని జస్టిస్ టి.వినోద్ కుమార్ ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నాగార్జునకు తాత్కాలికంగా ఊరట లభించింది. మాదాపూర్ ఎన్‌కన్వెన్షన్ సెంటర్‌ను హైడ్రా అధికారుల బృందం కూల్చివేయటంపై సినీహీరో నాగా ర్జున స్పందించారు. ఎన్ కన్వెన్షన్ సెంటర్‌పై కోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్లు తెచ్చు కున్నప్పటికీ కోర్టు కేసులకు విరుద్ధంగా ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేతలు చేపట్టడం బాధాకరమన్నారు. తమ ప్రతిష్టను కాపాడటం కోసం కొన్ని వాస్త వాలను తెలియజేయటం కోసం చట్టాన్ని ఉల్లంఘించేలా తాము ఏలాం టి చర్యలు చేపట్టలేదని ఆయన స్పష్టం చేశారు.తాము నిర్మించిన ఎన్ కన్వె న్షన్ సెంటర్ భూమి పట్టాభూమియని, ఒక్క అంగుళం ట్యాంక్ ప్లాన్ కూడా అక్రమణకు గురికాలేదన్నారు. ప్రైవేటు స్థలంలో నిర్మించిన భవనమన్నారు. కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై స్టే కూడా మంజూరు చేయబడిందన్నారు. కూల్చివేతలు కేవలం తప్పుడు సమాచారంతో, చట్టవిరు ద్దదంగా జరిగిందన్నారు. శనివారం ఉదయం కూల్చివేతలకు ముందు తమ కు ఏలాంటి నోటీసులు జారీ చేయలేదని తెలిపారు. కేసు కోర్టులో ఉన్న ప్పుడు ఇలా చేయటం సరికాదన్నారు. చట్టాన్ని గౌరవించే పౌరుడిగా, కోర్టు తనకు వ్యతిరేకంగా తీర్పునిస్తే కూల్చివేతలను తానే నిర్వహించి ఉండేవా డినని ఆయన పేర్కొన్నారు. తాజా పరిణామాల వల్ల తాము ఆక్రమణలు చేశామని, తప్పుడు నిర్మాణాలు చేపట్టామని ప్రజలకు సంకేతాలు వెళ్లే అవ కాశం ఉందన్నారు. ఆ అభిప్రాయం పోగెట్టాలనేదే తమ ప్రధాన ఉద్దేశమ న్నారు. అధికారులు చేసిన చట్ట విరుద్ద చర్యలకు వ్యతిరేకంగా న్యాయస్థా నాన్ని ఆశ్రయిస్తానని,అక్కడే తమకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నానని


చెరువులో ఆక్రమనిర్మాణాలు

అక్కినేని నాగార్జున వెల్లడించారు. తమ్మిడికుంట చెరువును కబ్జాచేసి నిర్మించి న ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేతను స్వాగతిస్తున్నామని జనంకోసం అధ్య క్షులు కసిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. జనంకోసం ఈనెల 20వ తేదిన చేసిన ఆధారాలతో కూడి ఫిర్యాదుపై స్పందించి ఖానామెట్ తమ్మిడికుంట చెరువు లో ఎన్ కన్వెన్షన్ ఇతర ఆక్రమణలను తొలగించటంపై ఆయన హర్షం వ్యక్తం చేవరాడు. చెరువు విస్తీర్ణం 29ఎకరాల 24గంటలు ఉండగా అందులో 3ఎక రాల 30 గుంటలు ఎఫ్‌టీఎల్,బఫర్ జోన్‌లలో హిరో అక్కినేని నాగార్జున కబ్జాచేశారని, ఇరిగేషన్ నార్త్‌ట్యాంక్ డివిజన్ ఈఈ 2021 లోనే లోకాయు క్తలో వ్రాత పూర్వక స్టేట్ మెంట్ ఇచ్చిన ఆధారాలను హైడ్రాకు జనం కోసం ఇచ్చిందన్నారు. దాని ఆధారంగా హైడ్రా చర్యలు తీసుకుందని, ఒక మంచి నిర్ణయాన్ని తీసుకుని తమ్మిడికుంటను కాపాడిన హైడ్రాను అభినందిస్తున్నా మన్నారు ప్రతీ చెరువులో రాజకీయ నాయకుల పాత్ర ఉందని, వారు మా ట్లాడకుండా ఉండటం మంచిదన్నారు. తమ్మిడికుంటను అక్కినేని నాగార్జున డబ్బులతోనే సుందరీకరణ చేయాలని కసిరెడ్డి భాస్కరరెడ్డి హైడ్రా అధికా రులను కోరారు.

### చెరువు పునరుద్దరణ సాధ్యమేనా..?

శరవేగంగా అబివృద్ధి చెందుతున్న శేరిలింగంపల్లి నియోజకవర్గంలో భూము ల ధరలకు రెక్కలు వచ్చాయి.శివారు ప్రాంతాలలో ఎకరా భూమి కోట్లలో ధర పలకటంతో భూబకాసురుల కన్ను ఇక్కడి చెరువులు, కుంటలపై పడు తోంది. కొందరు వ్యక్తులు రాజకీయ నాయకుల అండదండలతో రాత్రికి రాత్రి చెరువులను మట్టితో నింపుతూ కబ్జాలకు పాల్పడుతుండటమే కాకుండా పెద్దఎత్తున నిర్మాణాలను చేపడుతూ సొమ్ముచేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా తమ్మిడి కుంట చెరువు పరిసర ప్రాంతంలో కూడా అక్రమార్కుల ఆగడాలు అంతాఇంతా కాదు. కోట్లరూపాయల భూమిని అత్యంత సులువు గా కాజేస్తూ వాటిద్వారా పెద్దమొత్తంలో సంపాదించటం పరిపాటిగా మారిం ది.తమ్మిడికుంట చెరువు కబ్జాపై గతంలో 2012లో జనంకోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కరరెడ్డి లోకాయుక్తాలో ఫిర్యాదు చేయటంతో పాటు సంబందిత అధికారులకు ఎన్నోసార్లు వినతిపత్రాలను అందించి కబ్జాలపై చర్యలు తీసు కున్న దాఖలాలు కనిపించలేదు. కోర్టు స్టే ఆర్డర్‌ను ఇచ్చినప్పటికీ అక్రమ నిర్మాణాల జోరు కూడా ఆగలేదు. హైడ్రా చొరవతో ప్రస్తుతం తమ్మిడికుంట చెరువు కబ్జాలకు చెక్ పెట్టినప్పటికి చెరువును పూర్తిస్థాయిలో పునరుద్దరి స్తారా లేదా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.. చెరువును అక్రమించి నిర్మించిన అక్రమనిర్మానాలను కూల్చివేసిన అధికారులు సదరు ఖర్చును ఇప్పటి వరకు సదరు స్థలంపై నిర్మాణం చేపట్టి కోట్లు గడించిన బడాబాబుల నుంచి వసూలు చేయాలనే డిమాండ్లు ప్రస్తుతం సామాజికవేత్తలు, స్వచ్ఛంద సంస్థల నుంచి వెల్లువెత్తుతున్నాయి. ఎన్ కన్వెన్షన్ సెంటర్‌నిర్మాణంతో వేల కోట్ల రూపాయలు సంపాదించిన వ్యక్తులతోనే నిర్మాణానికి కూల్చటానికి అయిన ఖర్చులు,చెరువు పునరుద్దరణ కోసం వెచ్చించే నిధులను కబ్జాదారుల నుంచే వసూలు చేయాలంటూ జనంకోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కరరెడ్డి డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటి వరకు కబ్జాదారులపై కొరఢాఝుళిపిస్తూ పార దర్శకంగా వ్యవహరిస్తున్న హైడ్రా చెరువులను కాపాడటంలోనూ, కాపాడిన చెరువుల పునరుద్దరణ పనులను చేపట్టడంలోనూ ఏవిధంగా వ్యవ హరిస్తుందో వేచిచూడాలి.

## ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంలో మార్పులు చేయాలి : ఎంపి ఈటల

**కంటోన్మెంట్,ఆగస్టు 24 ప్రభాతవార్త:** కంటోన్మెంట్‌లో రోడ్డు విస్తరణ బాధితులకు న్యాయం చేయాలని, ఎలివేటెడ్ కారిడారు స్కైవే ప్రతిపాధించిన రోడ్డు విస్తరణను 200 ఫీట్ల నుంచి 120 ఫీట్లకు కుదించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ సూచించారు. శనివారం కంటోన్మెంట్ బోర్డు కార్యా లయంలో బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ ప్రశాంత్ బాజ్‌పేయ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్,కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, సిఈఓ మధుకర్ నాయక్, నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ, హెచ్‌ఎండిఏ సూపరిండెంట్ ఇంజనీర్ ఏ.ఎం.యూసుఫ్ హుస్సెన్ ల సమక్షంలో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంలో పలు అంశాలపై చర్చించారు. సికింద్రాబాద్ ప్యాట్నీ నుంచి శామీర్‌పేట్ వరకు,ప్యారడైజ్ చౌరస్తా నుంచి మేడ్చెల్ వరకు చేపట్టనున్న రెండు ఎలివేటెడ్ కారిడార్ (స్కైవే) చేపట్టబోయే నిర్మాణాల్లో వెడల్పులలో 200 చదరపు అడుగుల నుంచి 120 వరకు కుదించాలని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ సూచించారు.కేంద్ర ప్రభుత్వం మొట్ట మొదటి సారిగా రక్షణ శాఖకు చెందిన స్థలాన్ని హెచ్‌ఎండిఏకు అప్పగించి ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి తోడ్పాటును అందించడం శుభసుచికమన్నారు. అందు లో కొన్ని అంశాలను సవరిం చాలని హెచ్‌ఎండిఏ అధికారుల దృష్టికి తెచ్చా రు. కంటోన్మెంట్ బోర్డులో పనిచేసిన 125 మంది ఉదో ్యగులు సర్వీస్‌లో ఉంటూ మృతి చెందిన మాజీ ఉద్యోగుల పిల్లలకు కారుణ్య నియామకాల్లో 5 శాతం సిలింగ్‌ను ఎత్తివేసి అర్హులైన 125 మందికి న్యాయం చేయా లన్నారు. మురికి కాలువలు, పార్కుల నిర్మాణంలో ప్రజలకు ఎక్కడా ఇబ్బం ది కలుగకుండా పనిచేయా లన్నారు. కంటోన్మె ంట్‌లో 9 ఎకరాల విస్తీర్ణం లో స్పోర్ట్స్‌కాంప్లెక్స్ నిర్మించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అందుకు తగిన స్థలం సూచిం చాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు.


కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి సమావేశంలో ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే శ్రీగణేష్,బ్రిగేడియర్ ప్రశాంత్ బాజ్‌పేయ్, రామక్రిష్ణ, మధుకర్ నాయక్ తదితరులు

అందుకు మట్‌పోర్ట్‌లోని క్రీడా మైదానాన్ని కెటాయించాలని ఎమ్మెల్యే శ్రీగణే ష్ కోరారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కంటోన్మెంట్ బోర్డుకు రావాలి స్సన 800 కోట్లు బకాయిలను కేంద్రం వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో సివిలియన్ ఏరియా ప్రాంతాల్లో కమ్యూనిటీ హాళ్లు నిర్మించాలని నిర్ణయించారు. అదే విధంగా కమ్యూనిటీ హాళ్ల మరమ్మత్తుకు నిధులు విడుదల చేయాలన్నారు. తిరుమల గిరిలోని మహాత్మగాంధీ కమ్యూనిటీ హాల్‌లో ఉన్న డంపింగ్ యార్డును ఎత్తివేసి ఆ స్థలంలో మల్టీపర్‌పస్ పంక్షన్ హాల్‌ను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. 6వ వార్డులోని వాహబ్ నగర్‌లో సదాశ్రావన్ రెడ్డి ఇంటి అనుమతికి బోర్డు మెంబర్ రామక్రిష్ణ అభ్యంతరం తెలుపడంతో సిఈఓ మధుకర్ నాయక్, బోర్డు మెంబర్‌ల మధ్య చర్చ వాడివేడిగా సాగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ సిఈఓ పల్ల వి విజయ్ వన్షీ, డిప్యూటీ సిఈఓ విజయ్ కుమార్ బాలన్ నాయర్, హెచ్‌ఎండిఏ ఇంజనీర్లు హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల చిత్రణ రచయితలదే బాధ్యత

**నాంపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త :** సాహిత్యపరంగానే కాకుండా సమాజా న్ని సన్మార్గంలో నడిపించే గురుతర బాధ్యతల్లో భాగంగా సమాజ సంస్కర ణ, సమస్యల చిత్రణ రచయితల బాధ్యతని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ అన్నారు.పరిషత్తు అభ్యుదయంలో శంకర నారాయణ, సురవరం ప్రతాపరెడ్డి, దేవులపల్లి రామానుజరావు, డా. సి. నారాయణరెడ్డిల భాగస్వామ్యం ఎనలేనిది, మరువలేనిదన్నారు. పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో పరిషత్తు కృషివె నుక డా. దేవులపల్లి రామానుజరావు, డా. సి.నారాయణరెడ్డి వంటి పెద్దల భాగస్వామ్యం కీలకమన్నారు. రామానుజరావు ప్రతాపరెడ్డి వంటి పెద్దల నుండి స్ఫూర్తిపొంది తెలుగుభాష, సాహిత్యం కోసమే తమ జీవితాన్ని ధారపోశారని వివరించారు. డా. చెన్నయ్య స్వాగతోపన్యాసంలో 5దశాబ్దా లపాటు వివిధ హోదాల్లో పరిషత్తు సేవచేస్తూనే ఏపి సాహిత్య అకాడమీ కార్యదర్శిగా, అధ్యక్షుడుగా కాకుండా గొప్పరచయిత, కవి, విమర్శకుడు, పరిశోధకుడుగా రామానుజరావు బహుముఖీన సేవలు అనితరసాధ్యమని కొనియాడారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో శనివారం రాత్రి బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామాను


ఆర్.సీతారాంను సాహితీ పురస్కారంతో సత్కరిస్తున్న జస్టిస్ కె.లక్ష్మన్, శివారెడ్డి, చెన్నయ్య, రామారావులు

జరావు కళామందిరంలో పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జస్టిస్ కె.లక్ష్మణ్ ఆత్మీయ అతిథులు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్న య్య, కోశాధికారి మంత్రి రామారావులతో కలిసి ప్రముఖకవి డా. ఆర్.సీ తారాంను డా. దేవులపల్లి రామానుజరావు 107వ జయంత్యుత్సవ సాహితీ పురస్కారం, 25వేల రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం, శాలువా తో ఘనంగా సత్కరించి ప్రదానంచేసి శుభాభినందనలు తెలిపారు.

## అధికారులతో కార్పొరేటర్ సమావేశంన

**సైదాబాద్. ఆగస్టు 24 ప్రభాతవార్త:** వినాయక చవితి పండుగ సందర్భంగా లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి శనివారం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై గుంతలకు వెంటనే తగిన మరమ్మత్తు పనులు చేపట్టాలని, రోడ్లు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ పొంగి పొర్లకుండా సంబంధిత సిబ్బంది పర్యవేక్షిం చాలన్నారు. సరూర్‌నగర్ చెరువులో గుర్రపు డెక్కను తొలగించాలని, చెరువు చుట్టూ చెత్తా చెదారాన్ని తొలగించాలని, రాత్రి వేళల్లో చెరువు చుట్టూ నిఘా పెంచాలని, గంజాయి తీసుకునే వారిని పట్టుకోవాలని, కాలనీలలో చెట్ల కొమ్మల వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే వాటిని కొట్టివేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో డిసి జకియా సుల్తానాతో పాటు శానిటేషన్, వాటర్‌వర్క్స్, పో లీసు, ఎంటమాలజీ,ఇంజనీరింగ్,విద్యుత్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆక్రమణలపై హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు

**సరూర్‌నగర్, ఆగస్టు 24 ప్రభాతవార్త:**

మహేశ్వరం నియోజక వర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్‌కు చెందిన వివిధ డివిజన్లకు చెందిన పలువురు కార్పొరేట ర్లు హైడ్రా కమీషనర్‌ను కోరారు. ఈ మేరకు శుక్రవారం నగరంలోని హైడ్రా కార్యాలయానికి తరలివెళ్ళిన కార్పొరేటర్లు ఇంద్రావత్ రవి నాయక్, రాత్లావత్ నీలా రవినాయక్, ముత్తంగి కరుణానిధి, మొక్క నరేంద్రకుమార్, చెవ్వ మణెమ్మ, జిల్లెల అరుణ ప్రభాకర్‌రెడ్డిలు హైడ్రా కమీషనర్ రంగనాథ్‌ను కలిసి ఒక వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా వారు కార్పొరేషన్‌లో జరిగిన ప్రభుత్వ స్థలా ల ఆక్రమణలు, చెరువుల అక్రమణలపై పలు వినతి పత్రాలు అందజేశారు. అయితే తమ వినతికి స్పందించిన కమీషనర్ త్వరలో ఆక్రమణలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ నిచ్చారని వారు తెలిపారు.

## జూ పార్కు డిప్యూటీ క్యూరేటర్ బదిలీ

**చార్మినార్,ఆగష్టు 24 ప్రభాతవార్త :**

హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులో డిప్యూటీ క్యూరేటర్‌గా దాదాపు నాలుగున్నర సంవత్సరాలు పాటు విధులు నిర్వహించిన ఎ.నాగమణి సైఫాబాద్‌లోని అరణ్యభవన్ ఫారెస్ట్ డిపార్టుమెంట్ ప్రధాన కార్యాలయంకు బదిలీ అయ్యారు. కాగా జూ పార్కు డిప్యూటీ క్యూ రేటర్‌గా బర్‌నోబా నియమితుల య్యారు.జూ పార్కు అసిస్టెంట్ క్యూరేటర్ వన్ ఎ.సతీష్ బాబు, చౌటప్పల్ ఫారెస్ట్‌రేంజ్‌కుబదిలీ అయ్యారు.జూ పార్కు అసిస్టెంట్ వన్ క్యూరేటర్‌గా విష్ణువర్దన్,అసిస్టెంట్ క్యూరేటర్ (రెండు)గా అమృతలు పదవి బాద్యతలు స్వీకరించారు.కాగా జూపార్కు డిప్యూటీ రేంజ్ అధికారి అనిత బదిలీ అయ్యారు.

